సివిల్స్ టాపర్‌ను అభినందించిన కలెక్టరు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సివిల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ర్యాంకు సాధించిన డాక్టరు జివిఎస్ పవన్‌దత్తాను కలెక్టరు కె.వెంకటరమణారెడ్డి సత్కరించారు. కలెక్టరేట్ వద్ద కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన పవన్ దత్తాను వెంకటరమణారెడ్డి దుశ్శాలువతో, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ తిరుపతి ఎస్‌వి మెడికల్ కళాశాలలో 2014 బ్యాచ్ ద్వారా డాక్టర్ పట్టాని పొందిన పవన్ దత్తా సివిల్స్‌లో టాప్‌ర్యాంకర్‌గా నిలవడం, ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ర్యాంకును సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సిఈవో మురళీకృష్ణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్, పవన్ దత్తా తల్లిదండ్రులు లలితకుమారి, వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, రాధాకృష్ణవర్మ పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వ్యవసాయ, అనుబంధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ప్లాంటేషన్ పట్టుగూళ్ల షెడ్లు నిర్మాణానికి దరఖాస్తులు చేసుకున్న రైతులందరికీ రుణాలు అందజేసి షెడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని, పట్టుగూళ్ల ఉత్పత్తి పెంచడానికి చర్యలు చేపట్టాలని జేడీని ఆదేశించారు. రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలు కావలసిన రైతులకు వెంటనే వెండర్స్ ప్రైవేట్ కంపెనీలతో మాట్లాడి డ్రిప్ పరికరాలను అందజేయాలన్నారు. ఉద్యాన పంటలు పండించే రైతులకు వారికి కావలసిన మేలు రకమైన విత్తనాలు వారు పండించే కూరగాయలకు మార్కెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రైవేట్ కంపెనీలైన వెండర్స్‌తో మాట్లాడి డ్రిప్ పరికరాలు వ్యవసాయ పనిముట్లు రైతులకు సబ్సిడీతో సకాలంలో అందించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుశనగ విత్తనాలు, అంతర్ పంటలు వేసుకోవడానికి చిరుధాన్యాలు అవసరమైన రైతులకు పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో వేరుశనగ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం ద్వారా అందించే ఆర్థిక సహాయంతో పాడి ఆవులను పట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వి.కోట శాంతిపురం, రామకుప్పం మండలాలలో పాల ఉత్పత్తిని పెంచి చేయూత పథకం ద్వారా పొందిన రైతులందరూ అమూల్‌కు పాలు పోసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల దాణా విషయంలో ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని పరిశీలించాలని, పశు సంవర్ధక శాఖ జేడీని ఆదేశించారు. మత్స్య శాఖ ద్వారా చేపల అభివద్ధి కోసం ప్రభుత్వం పలు పథకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చేపల వ్యాపారాన్ని నమ్ముకొని జీవిస్తున్న వారికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందు కోసం పలు ప్రాంతాలలో అమ్మక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి శోభారాణి, డిడి ఫిషరీస్ రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

భూసేకరణను వేగవంతం చేయండి

చెన్నై-బెంగళూరు, చిత్తూరు-తచ్చురు ఎక్స్ ప్రెస్ హైవే, నేషనల్ హైవే రోడ్ల అభివద్ధికి అవసరమైన భూములను పరిశీలించి వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి జిల్లాలో జరుగుతున్న ఎక్స్‌ప్రెస్ హైవే, ఎన్‌హెచ్ హైవే, ఆర్ అండ్ బి డివిజన్ రోడ్ల అభివద్ధికి సంబంధించి ఎన్‌హెచ్ పిడిలు, చిత్తూరు, పలమనేరు ఆర్‌డిఒలు, విద్యుత్, ఆర్ అండ్ బి, ఉద్యానవనం, ఆర్‌డబ్ల్యు, ఎపిఐఐసి, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చెన్నై, బెంగళూరు, చిత్తూరు, తచ్చురు ఎక్స్ ప్రెస్ హైవే, ఎన్‌హెచ్ హైవే, ఆర్ అండ్ బి డివిజన్ రోడ్ల అభివద్ధికి సంబంధించి ప్యాకేజీ.1,2,3, రోడ్ల పనులకు సంబంధించి అవసరమైన భూములను డికెటి, వైలేషన్ వంటివి వెంటనే పూర్తి చేయాలన్నారు.

రెజ్లర్ల పోరాటానికి

సంఘీభావం తెలపాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: దేశ రాజధానిలో న్యాయం కోసం పో రాడుతున్న మహిళలకు న్యాయం చేయాలని వారి పోరాటానికి అందరూ సంఘీభావం తెలపాలని శుక్రవారం చిత్తూరులో జరి గిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమావేశానికి జిల్లా కో కన్వీనర్ జీవిత అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజ రైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరిలు మాట్లాడుతూ మహిళా రెజ్లర్లు 2023 జనవరి నుంచి ఢిల్లీలో నిరసన తెలియజేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ భారత స్టార్ మహిళపై లైంగిక వేధింపులు చేయడం దేశానికి సిగ్గుచేటు అన్నారు. వారికి న్యాయం చేయాలని దేశ రాజధాని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తుంటే వారిని భయపెట్టి బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. అంతర్జాతీయంగా మహిళా రెజ్లర్లకు న్యాయం చే యాలని రోజురోజుకీ మద్దతు పెరుగుతున్నా దేశంలోని మోడీ కి మాత్రం చెవికి ఎక్కడం లేదన్నారు.

ఇప్పటికైనా బిజెపి ఎంపీ బ్రిజ్ భూషన్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని, అత న్ని అన్ని రాజ కీయ, ప్రభుత్వ పదవుల నుంచి సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. హర్యానా బిజెపి ప్రభుత్వంలో మంత్రి సందీప్ సింగ్‌ను తొలగించి అరెస్టు చేయాలని, రెజ్లర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, ఈ సందర్భంగా నిరసన ప్రదేశంలో విద్యుత్తును తక్షణమే పునరుద్ధరించాలని, తాగునీరు, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘ టనపై రిటైర్డ్ సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి నేతత్వ ంలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారు పోరాటానికి దేశవ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అండగా నిలబడుతుందని తెలిపారు. జిల్లాలో కూడా రోజురోజుకీ మహిళపై దాడులు పెరుగుతున్నా యని వీటిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వాజిల్లా కార్యదర్శి భువనేశ్వరి

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు డిప్యూటీ సీఎం హోదాలో వెళ్లిన తనను అవమానపరిచిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గమైన జీడీ నెల్లూరు లోని పాచిగుంట, తాటిమాకులపల్లి గ్రామాల్లో బుధవారం పర్యటనకు వెళ్లగా అగ్రకులస్తులు ఇండ్లకు తాళాలు వేసి బయట ప్రాంతాలకు వెళ్లిపోయారని, అలాగే ఇళ్లను పసుపు నీళ్లతో కడగడం దళిత ప్రజాప్రతినిధి అయిన తనను అవమానించడమే నన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దష్టికి తీసుకురావాలి తప్ప ఇలా చేయడం దళిత ప్రజా ప్రతినిధిని అవమానించడమే అవుతుందన్నారు. తనను అవమానించిన రెండు గ్రామాల ప్రజలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఉద్దేశపూర్వకంగా ప్రతిపక్ష పార్టీ అగ్ర నాయకులు తన నియోజకవర్గంలోని అగ్రకులస్తుల గ్రామాల్లో పర్యటించకుండా అడ్డుకోవడం అత్యంత దారుణం అన్నారు. కుల పిచ్చితో కొందరు కమ్మ కులస్తులు వ్యవహరిస్తున్నారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీఎం జగన్ పరిపాలన ఆదర్శం

గంగాధరనెల్లూరు: ఆంధ్ర రాష్ట్రంలో సీఎం జగన్ పరిపాలన ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తూగుండ్రం పంచాయతీ ఆవలకొండలో అధికారులు, నేతలతో కలిసి డిప్యూటీ సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 26 పథకాలకు సంబంధించి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లింలకు అధిక ప్రాధాన్యతతో ప్రత్యేక గుర్తింపును ఇచ్చారన్నారు. ఆవలకొండ గ్రామంలో పలుచోట్ల డ్రైనేజీ కాల్వ సమస్య ఉందని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలతో పాటు వీధి లైట్లు కొత్తవి ఏర్పాటు చేయించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, సర్పంచ్ శ్రీబాబు, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు, నేతలు రాజేందర్ రెడ్డి, లోకనాథం యాదవ్, చిట్టిబాబు మొదలి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

టిట్కో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: టిడ్కో గహ సముదాయాల వద్ద రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ జె అరుణ గుత్తేదారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ నగరపాలక పరిధిలో పూనేపల్లె వద్దనున్న టిడ్కో గహ సముదాయాల వద్ద జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను పరిశీలించారు. రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణ పనులను తనిఖీ చేసి అధికారులు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. గహసముదాయంలో ప్రస్తుతం జరుగుతున్న కాలువల నిర్మాణం, పైప్ లైన్ ఏర్పాటు, విద్యుదీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భవనాల్లో పెండింగ్లో ఉన్న చిన్నపాటి సివిల్ పనులను ఈనెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. టిడ్కో గహాల వద్ద జరుగుతున్న పనులను ప్రతి రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, నిర్దేశించిన పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. కార్యక్రమంలో టిడ్కో ఈఈ వెంకట ముని, సీఎంఎం గోపి, ధనుంజయ రెడ్డి, గుత్తేదారులు పాల్గొన్నారు.

జులై లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలి

జగనన్న హౌసింగ్ కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గహాలను జులై నెఖరుకు పూర్తి చేయించి గహప్రవేశాలకు సిద్ధం చేయాలని నగర కమిషనర్ జె అరుణ చెప్పారు. గహ నిర్మాణాలు వేగవంతం చేయడం, పూర్తి చేయించడంపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో సూపర్‌వైజర్ అధికారులు, వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో గహప్రవేశాలకు 1,200 గహాలు సిద్ధం చేయాల్సి ఉందన్నారు. వార్డుల వారీ జరుగుతున్న గహ నిర్మాణాలను వార్డు కార్యదర్శులు రోజువారీగా లబ్ధిదారులను సమన్వయం చేసుకొని పర్యవేక్షించాలన్నారు. వార్డు అడ్మిన్, అమినిటీ, ప్లానింగ్, వెల్ఫేర్, వీఆర్వోలు వార్డు పరిధిలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయించాలన్నారు. ప్రస్తుతం ఆర్సీ, ఆర్‌ఎల్ దశలో ఉన్న నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించి గహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఏసీపీ రామకష్ణుడు, హౌసింగ్ ఏఈ శ్రీధర్, డీఈ రమణ, సీఎంఎం గోపి, వార్డ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లాలో నెలకు రెండు సార్లు పర్యటన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోనే 80 శాతం సమస్యలు పరిష్కారం అవుతున్నాయని జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి జిల్లాకు ప్రత్యేక అధికారి వీర పాండియన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జేసీ, పి.శ్రీనివాసులతో కలిసి పౌర సరఫరాలు, గహ నిర్మాణం, విద్య, విద్యుత్తు, వైద్యా, ఆరోగ్యం, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖల, స్పందన వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని రొంపిచెర్ల మండలంలో గ్రామ సచివాలయం, పులిచెర్ల మండలంలో రైతు భరోసా కేంద్రం, రీసర్వే, కల్లూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పూతలపట్టు మండలంలో హౌసింగ్ కాలనీ, బండ్లపల్లి గ్రామంలో రేషన్ షాప్, పెనుమూరు మండలం, కలిగిరి గ్రామంలో గ్రామ సచివాలయాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 1902 కు కాల్ చేసి ప్రజలు చెప్పే సమస్యలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు అందజేసే సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు.

నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ ఇండ్లు పథకంలో చిత్తూరు జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు అందరూ గహాలు నిర్మించుకుంటున్నారని, జగనన్న లేఔట్‌లో అన్ని శాఖలు సమన్వయం చేసుకొని అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అయితే కొందరు బిల్లులు రావడం లేదని నా దష్టికి రావడం జరిగింది అని తెలిపారు. రాష్ట్రంలో నాడు నేడు పథకము ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని గతంలో కంటే ఇప్పుడు స్కూలుకు బాగున్నాయని తెలిపారు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు అనేక రకాల సదుపాయాలు సకాలంలో అందుతున్నాయని రైతులు తెలియజేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా రైతులు ప్రకతి వ్యవసాయంపై ప్రత్యేక దష్టి పెట్టి రాగులు జొన్నలు, కొర్రలు వంటి సిరి ధాన్యాలను పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులుకు అవగాహన కలిగించాలన్నారు. అమూల్ సంస్థతో జిల్లాలో జగనన్న పాల వెల్లువ ద్వారా పాలు సేకరణ జరుగుతుందని, అమూల్ వల్ల పాడి రైతులకు లీటర్‌కు అధిక ధర వస్తోందని, పాడి రైతుల అమూల్ కు పాలు పోచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై నెలకు రెండు సార్లు జిల్లాలో పర్యటించడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో పరిష్కరించవలసిన సమస్యలు ఉంటే వాటిని నా దష్టికి తీసుకురావాలని చూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డిపిఒ లక్ష్మీ, ఆర్డీవో రేణుక, డిఆర్‌డిఎ పిడి తులసి, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ, సాంఘిక డిడి రాజ్యలక్ష్మి, డీఎస్‌ఓ శంకరన్, డియం మోహన్ బాబు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఆ వంతెన'కు మోక్షమెప్పుడో..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఏడాదిన్నర క్రితం కురిసిన భారీ వర్షాలకు జిల్లా అతలాకుతలమయ్యింది. రాయలచెరువు మరవపోయింది. కల్యాణిడ్యాం గేట్లు ఎత్తేయడంతో చిగురువాడ స్వర్ణముఖి నది వంతెన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. అప్పట్లో రెండు నెలల పాటు తిరుపతితో సంబంధాలు 11 మండలాల ప్రజలకు తెగిపోయాయి. చంద్రగిరి ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం చేసి, వర్షాలు తగ్గిన వెంటనే యుద్ధప్రాతిపదికన వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఏడాదిన్నర పూర్తయినా హామీగానే మిగిలిపోయింది. ఏ చిన్నపాటి వర్షం వచ్చినా తాత్కాలికంగా వేసిన మార్గంలో వాహనాలకు ఇబ్బంది. రామచంద్రాపురం, వెదురుకుప్పం, కార్వేటినగరం, ఎస్‌ఆర్‌పురం, జీడీనెల్లూరు, పెనుమూరు, పల్లిపట్టు, చిత్తూరు తదితర ప్రాంతాల్లో పల్లెలను కలిపే రోడ్డు ఇది. వర్షాలప్పుడు రెండు నెలల పాటు బస్సులను ఆపడంతో ఇదే అదనుగా భావించిన ఆర్టీసీ అధికారులు ఆరూట్‌లో నష్టాలొస్తున్నాయన్న సాకుతో ఆరు బస్సు సర్వీసులను నిలిపేశారు. యనమలమంద, చెంచుగుడి, ఆళ్లమడుగు ప్రాంతాలకు బస్సు సర్వీసులు లేక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇకనైనా అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. యుద్ధప్రాతిపదికన శాశ్వతంగా చిగురువాడ బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు.

'లక్' ఉంటేనే 'సీటు'

అనాథలు, హెచ్‌ఐవి బాధితులకు 5 శాతం

ఎస్సీ- ఎస్టీలకు 14 , బీసీ- ఓబీసీలకు 6 శాతం

సెలక్షన్ విధానంలో నిర్దిష్టతలపై అస్పష్టత

'ప్రైవేటులో ఉచిత విద్య'పై నీలినీడలు

ప్రజాశక్తి- తిరుపతి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూళ్లలోని 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రకటించారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్లో అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చంటూ ప్రకటించారు. అయితే విద్యార్థుల ఎంపిక మాత్రం లాటరీలో ' అదృష్టం' వరించాల్సిందేనని అధికారులు పేర్కొంటుండటంలో మెలిక ఏంటని విద్యార్థి సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. అలగే సెలక్షన్ విధానంపైనా, నిర్దిష్టతలపైనా అస్పష్టతగా ఉందని అధికారులే పేర్కొంటున్నారు. స్కూల్ ప్రారంభంలోనే జాబితాను ప్రకటించడానికి కసరత్తు చేస్తున్నామంటూ చెబుతున్నా...తాజా ఉత్తర్వులు వచ్చే వరకూ ప్రైవేటులో ఉచితం విద్యకోసం ' అదృష్టవంతులు' నిరీక్షించక తప్పదేమో!.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అమలు అవుతున్న విద్యావిధానంపై గురిపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రైవేటు విద్యాసంస్థలో ' లాటరీలో అదృష్టవంతులకే' ఉచిత విద్యను అందించాలని భావించారు. పాఠశాలలో అడ్మిషన్ల కోసం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు లేకుండా ఉచిత విద్యను అందించాలని సంకల్పించారు. అందులో భాగంగానే విద్యాశాఖ అధికారులకూ ఫిబ్రవరి 26 నే ఆదేశాలనూ జారీ చేసినట్లు తెలుస్తోంది. అందులో ప్రైవేటు విద్యాసంస్థల్లో మొత్తం 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని ఆదేశించారు. అందులో అనాథలకు, హెచ్‌ఐవి బాధితులు- వారి పిల్లలకు 5 శాతం కేటాయించారు. అలాగే ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం ఇవ్వాలని పేర్కొన్నారు. మిగిలిన 6 శాతాన్ని బీసీ, ఓబీసీలకూ సర్దుబాటు చేశారు. ఈ ఉచిత సీట్లకు గాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అయితే లాటరీలో రెండు విడుతలుగా అర్హులను ఎంపికచేసే బాధ్యతను ఆయా జిల్లాల అధికారులకు అప్పగించినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఎంపిక చేసే కమిటీ విధివిధానాలు, ఎంపికపై నిర్దిష్టమైన విధివిధానాలపై స్పష్టతకొరవడినట్లు విద్యాశాఖ అధికారులే పేర్కొంటున్నారు. జూన్ మొదట్లోనే 2023-24 విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరలో తాజాగా నిర్దిష్టమైన విధివిధానాలను ప్రకటించడమే కాకుండా మెరిట్, అర్హత ప్రాతిపదికగా సీట్లను భర్తీ చేయాలని విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తుండటం గమనార్హం.

సిఫార్సు బది'లీ(ల)లు'..?

ప్రజాప్రతినిధుల వద్ద ఉద్యోగుల క్యూ

పోస్టు ప్రాధాన్యతను బట్టి బేరసారాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'మీరు కోరుకున్న చోటుకు బదిలీ కావాలా.. ఆ మంత్రి, ఎంఎల్‌ఎ, ఆ ప్రజాప్రతినిధి మనవాళ్లే..మనం ఎంత చెబితే అంత.. మీకెందుకు నిశ్చింతగా ఉండండి..' అంటూ పీఏలు, ఆఫీసు బేరర్లు, కొంతమంది యూనియన్ నాయకులు పైరవీలకు తెరలేపారు.. కోరుకునే దూరాన్ని బట్టి బేరసారాలు జరుగుతున్నాయి. ఉద్యోగులు, అధికారుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో పైరవీలు ఊపందుకున్నాయి. సిఫార్సు లేఖలతో ప్రజాప్రతినిధుల వద్ద క్యూ కడుతున్నారు. నాలుగేళ్ల తర్వాత ఉద్యోగులకు పెద్దఎత్తున బదిలీ చేసేందుకు ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. గత నాలుగేళ్లుగా తిరుపతి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు తమ పోస్టులను పదిలం చేసుకునేందుకు రాజకీయ పైరవీలు సాగిస్తున్నట్లు సమాచారం. ఒక్క తిరుపతి నగరంలోనే దాదాపు 25 మందిపైగా దీర్ఘకాలికంగా తిష్టవేసుకున్నట్లు తెలుస్తోంది.

సిఫార్సు ఉంటే సరి. చిరుద్యోగి నుంచి అధికారి వరకూ కోరుకున్న చోటకు వెళ్లొచ్చని పెద్దఎత్తున ప్రచారం నడుస్తోంది. జిల్లాలో అత్యధికంగా జిల్లాపరిషత్, తహశీల్దార్ కార్యాలయాల్లో రాజకీయ నేతల సిఫార్సులు ఉండే అవకాశం ఉంది. ఆఫీసు బేరర్ల ముసుగులో బదిలీలు ముందుకొచ్చిన ప్రతిసారీ కొందరు ఉద్యోగులు యూనియన్ నాయకుల పేరుతోనో, స్పౌజ్ కేసుల వంకతోనో బదిలీల నుంచి తప్పించుకుంటున్నారు. అలా ఏళ్ల తరబడి ఒకే ప్రాంతంలో పాతుకుపోయిన ఉద్యోగులు చాలా మంది ఉన్నారు. అటువంటి వారు సైతం మరోసారి బదిలీని ఆపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కొందరు పలుకుబడి ఉన్నవారు గుర్తింపు సంఘాల్లోని ఆఫీసు బేరర్లుగా పని ధృవీకరణ పత్రాలు తెచ్చుకునే పనిలో ఉండటం గమనార్హం. ఈ వ్యవహారంలో పెద్దమొత్తంలో నగదు చేతులు మారుతోందని బహిరంగంగానే విమర్శలు ఉన్నాయి. యూనియన్ నాయకుల పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించేవారిపై అధికారులు దృష్టి సారించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

నిబంధనలివి..!

దీర్ఘకాలికంగా ఒకేచోట ఉన్న ఉద్యోగులకు స్థానచలనం తప్పనిసరి అని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగానే ఉమ్మడి చిత్తూరు బదిలీలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 30 తేదీ నాటికి కనీసం రెండేళ్లు ఒకే ప్రాంతంలో పనిచేసిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా నిర్ణయించారు. ఒకచోట కనీసం ఐదేళ్లు ఉన్న ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ చేయాల్సిందే .ఇలా రెండు రకాల జాబితా సిద్ధం చేయాల్సి ఉంది .610 జీవో ప్రకారం గత ఏడాది జిల్లాకు కేటాయించిన ఉద్యోగులకు స్థానికత ఆధారంగా బదిలీలు జరగలేదు. జిల్లాలో పునర్విభజన తర్వాత తొలిసారి సాధారణ బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2లక్షల 3వేల మంది ఉద్యోగులు బదిలీ అయ్యే అవకాశం ఉందని సమాచారం. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో పనిచేసే ఉద్యోగులు మాత్రం ఈ జీవో వర్తించదు.

బదిలీల దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి-నగరి: మండలంలో పనిచేస్తున్న 86 మంది ఉపాధ్యాయులు సాధారణ బదిలీలకు దరఖాస్తు చేశారని ఎంఈఓ పిఎన్ శ్రీదేవి శుక్రవారం తెలిపారు. ఈ దరఖాస్తుల ఆధారంగా ఉపాధ్యాయుల సేవా పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రత్యేక బందం సహాయంతో నమోదు చేశామన్నారు. ఈ నివేదిక ఆధారంగా బదిలీల ప్రక్రియ జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో కుప్పరాజు, లగనాథం, తులసి, మహేష్, సుబ్రమణ్యం, సంజీవి, రాజ్ కుమార్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఒకటవ తరగతి చేరగోరు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లల పేర్ల నమోదుపై పూర్తి శ్రద్ధ వహించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి నిరంజన్ కుమార్ కోరారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం ఆయన కమిషన్ నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సందేశం ప్రతి ఒక్కరూ వినాలని ఇందులో భాగంగా పాఠ్యపుస్తకాల డౌన్లోడ్ తల్లిదండ్రులు తమ మొబైల్లో చేసుకునే విధంగా వారిని చైతన్యవంతులు చేయాలన్నారు. మనబడి, నాడు-నేడు పనుల పురోగతి వేగవంతం చేయాలని ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిధుల జమా, ఖర్చు ఆన్లైన్ చేయాలని, జగనన్న విద్యా కానుక ప్రతి ఒక్క పాఠశాలల్లోని విద్యార్థులకు చేరే విధంగా చూడాలని ఎంఈఓ కోరారు. ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి, సిబ్బంది పాల్గొన్నారు.

30న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సోమల: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీడీవో కార్యాలయ పక్కనున్న సమావేశపు గదిలో ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు అందరూ, అన్ని శాఖల అధికారులు, తమ ప్రగతి నివేదికలను తీసుకొని హాజరుకావాలని, ముఖ్యంగా సమావేశానికి అధికారులు తప్పక హాజరు కావాలని, సహాయకులను పంపవద్దని తెలిపారు.

వాలంటీర్లు సేవా వారధులు

ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రజా సంక్షేమ పాలనలో వాలంటీర్లు సేవా వారధులుగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి కుమార్తె వైసీపీ నాయకురాలు కృపా లక్ష్మి తెలిపారు. శుక్రవారం బల్లిగంటగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సేవా వజ్రా,సేవా రత్న లకు ఎంపికైన వాలంటీర్లకు ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు, జడ్పిటిసి సభ్యులు అన్నలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ సమీక్షంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు సేవా దక్పథంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అందువల్ల సీఎం జగన్ వాలంటీర్లకు పురస్కారాల పేరుతో సేవ వజ్రాకు రూ.30 వేలు, సేవ రత్న రూ.25 వేలు, సేవా మిత్రలకు రూ.10 వేలు నగదు బహుమతి ఇచ్చాడని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు సత్కారాలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు, ఎంపీడీవో శ్రీనివాసన్, తహశీల్దార్ బాబు, సర్పంచులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పనులు పారదర్శకం

ప్రజాశక్తి-పులిచెర్ల: భూముల రీ సర్వే పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని సివిల్ సప్లై కమిషనర్, జిల్లా అభివద్ధి ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ తెలిపారు. శుక్రవారం పులిచెర్ల మండలం రెడ్డి వారిపల్లెలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులతో కలిసి సివిల్ సప్లై కమీషనర్ వీర పాండ్యన్ పరిశీలించారు. అనంతరం కమీషనర్ రైతులను, అధికారులను అడిగి సర్వే వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై కమిషనర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డు గదులను, ఆసుపత్రి రికార్డులను సివిల్ సప్లై కమిషనర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీఎం అండ్ హెచ్ఓ ప్రకాశం, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, ఎంపీడీవో సుగుణమ్మ, తహసీల్దార్ అమర్నాథ్, వైద్యాధికారిణి హరిప్రియ, కుముదవల్లి పాల్గొన్నారు.

వేరుశనగ విత్తన పంపిణీ పర్యవేక్షణ

ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లి, కల్లాడు, మొరం రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు అన్నపూర్ణాదేవి, వేరుశనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్లను శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా తీసుకున్న విత్తనాలను పంట వేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను అర్హులైన రైతులకు తప్పకుండా అందజేయాలని రైతు భరోసా కేంద్రం సిబ్బందికి తెలిపారు. కొలమాసనపల్లిలో 135 క్వింటాళ్లు కల్లాడు, మొరం రైతుబజా కేంద్రాల్లో 90 క్వింటాళ్లు వేరుశనగ విత్తనం అందుబాటులో ఉందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయశాఖ అధికారి సంధ్య, వైస్ ఎంపీపీ గజేంద్ర, సర్పంచ్లు గోవిందయ్య, విశ్వనాథంరెడ్డి, ఎంపీటీసీ మేనకా శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం

ప్రజాశక్తి-పులిచెర్ల: కల్లూరు-దేవళంపేటలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం అభిషేకం పూజలు వేడుకగా నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అలంకతుడైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి భక్తులకు విశేషంగా దర్శనమిచ్చారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు అనంత కుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

భూమిని సర్వే చేసి హద్దులు చూపాలి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఓ జవాను దేశాన్ని కాపాడే ప్రయత్నంలో సరిహద్దుల్లో ప్రాణాలను కోల్పోయాడు. దీంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేందుకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టాగా ఇచ్చారు. ఆ భూమిలో బాధితురాలు చదును చేసి శక్తి ఉన్నంతకాలం సాగుబడి చేసింది. వద్ధాప్యం మీద పడటంతో ఇంటి దగ్గరే ఉంటుంది. ఆక్రమణలకు గురికాకుండా ఉండేటందుకు రెవెన్యూ వారు హద్దులు చూపిస్తే, చుట్టూ సర్వే రాళ్లను నాటుకొని కాపాడుకుంటాను అంటూ మండల సర్వేయర్ చుట్టూ తిరుగుతున్నా వారు స్పందించలేదు. దీంతో చిత్తూరు జిల్లా ఆర్డీవో రేణుక కల్పించుకొని ముందు ఆ భూమిని సర్వే చేసి వారికి హద్దులు చూపాలని సిబ్బందికి చెప్పినా స్పందన లేదు. చివరకు ఆమె విసుగొచ్చి మీడియాను ఆశ్రయించింది. ఆ బాధితురాలు బాధను పాఠకులకు తెలిపే ప్రయత్నంలో

వెదురుకుప్పం తహశీల్దార్ కార్యాలయం

ప్రజాశక్తితో పంచుకుంది. మాది మండలంలోని పాతగుంట పంచాయతీ, బలిజపల్లి హరిజనవాడ. నాపేరు పుష్పమ్మ, మా వారు దేవరాజ్. మా వారు భారత సైన్యంలో సేవలు అందించారు. కాశ్మీర్ బార్డర్లో దేశాన్ని కాపాడే ప్రయత్నంలో శత్రువుల దాడిలో జులై 7 2019లో అమరుడయ్యాడు. ప్రభుత్వా లాంఛనాలతో గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మా కుటుంబానికి మండలంలోని తార్లబైలు గ్రామంలో సర్వే నెంబర్ 493, డికెటి నెంబర్ 8/4/1414 లో విస్తీర్ణం సుమారుగా 5 ఎకరాల భూమిని 2004 ఆగస్టు 16వ తేదీన ఇచ్చారు. ఈ భూమి ఇతరులు ఆక్రమించుకోకుండా ఉండేందుకు 2022, నవంబర్ 16వ తేదీ భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని గ్రామ సచివాలయంలో చలానా కట్టాను. అప్పటినుంచి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నా స్పందించక పోగా అవమానాలు తప్పడం లేదంటుంది.

లెక్క లేకుండా మాట్లాడుతుంది

నా సమస్య సర్వేయర్ భానుమతికి చెప్పాను. సర్వే చేయించాలని సంవత్సరం రోజులుగా ఆమె చుట్టూ తిరుగుతున్నాను. ఆర్డీవో మేడం కూడా సమస్య పరిష్కరించాలని ఆమెకు సూచించింది. అయినా సర్వేయర్ ఆర్డీఒ మాటలు లెక్కచేయకుండా నన్ను మెడబెట్టి బయటికి గెంటిస్తా, బయటికి పో అంటుంది **-పుష్పమ్మ బాధితురాలు**

న్యాయం చేయండి

నేను బిఎస్ఎఫ్ కలకత్తా రేంజ్లో పనిచేస్తున్నాను. ప్రభుత్వం మా నాన్నకు కేటాయించిన భూమికి మాకు హద్దులు చూపించి న్యాయం చేయండి **-ఎలిజ, బాధితురాలి కుమారుడు, బలిజపల్లి.**

న్యాయం చేస్తాం

సంబంధిత విషయమై బాధితురాలు నాకు తెలియజేశారు. సర్వేయర్కు చెప్పాం త్వరలో న్యాయం చేస్తాం- **పుల్లారెడ్డి, తహశీల్దార్, వెదురుకుప్పం మండలం.**

విలేకరులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో విలేకరులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చిత్తూరు ఎస్పి రిషాంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ మాట్లాడుతూ ఓ వ్యక్తి మతి వివరాలు తెలియాల్సి ఉందని వాట్సప్ గ్రూప్లో పోస్ట్ చేసినందుకు వివరాలు ఇవ్వకపోగా మతి చెందిన వ్యక్తి అల్లుడు ఫిర్యాదు ఇచ్చారని మండల ఎస్సై లోకేష్ నలుగురు విలేకరులపై అక్రమంగా కేసులు బనాయించారని పేర్కొన్నారు. ఫిర్యాదు దారుడు తాను ఎలాంటి కంప్లైంట్ ఇవ్వలేదని ఎస్పీకి తెలియజేశారు. ఈ విషయంలో విచారణ జరిపించి సంబంధిత పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్పందిస్తూ విచారించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్పీని కలిసిన వారిలో చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్, రమేష్, మహేష్, ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోటేశ్వర బాబు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సిపిఎస్ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు శివయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాలూకా ఉద్యోగ సంఘాలతో కార్యదర్శి సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణ, ఘన కార్యదర్శి గొంతి ఆస్కారావుల పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యలపై అన్ని జిల్లాల్లో, తాలుకాల్లో నిరాహార దీక్షలు చేపట్టారు. ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతోనే నేడు అందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన దుస్థితి ఉద్యోగులకు పట్టిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా సహాయ అధ్యక్షులు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉద్యోగులు తమ జీవితకాలం సేవ చేస్తున్నారని అయితే వారికి అందాల్సిన లబ్ధిని అందించడంలో ప్రభుత్వం వివక్షత చూపడం

తగదన్నారు. నిరాహార దీక్ష కార్యక్రమానికి ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే, ఎంపీలుగా ఉండే వారికి చట్టం చేసుకుని ఒకటో తేదీకి జీతాలు ఇస్తున్నారని, 60 సంవత్సరాలు ప్రభుత్వాలు చెప్పిన పనులు చేస్తూ ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు ఒకటో తేదీ జీతం వచ్చేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్వో అండ్ సిహెచ్ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, బంగారు పాళ్యం తాలూకా కార్యదర్శి సురేందర్ రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు కష్ణయ్య, జిల్లా మహిళా కోశాధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మాజీ సర్పంచ్ కుటుంబానికి వైఎస్సార్ బీమా

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఆర్కేవీబీ పేట టిడిపి మాజీ సర్పంచ్ రమేష్ బాబు చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు సర్పంచ్ దివ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కుల, మత, రాజకీయ బేధాలు లేవని టీడీపీ మాజీ సర్పంచ్ రమేష బాబుకు సీఎం రిలీఫ్ ఫండ్ అందించి మరోసారి నిరూపించుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జగనన్న పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో తక్షణం సాయం కింద రూ.10 వేలు

అందించారు. రూ.90 వేలు ప్రభుత్వం త్వరలో చెక్కురూపంలో అందిస్తోందని పేర్కొన్నారు. కార్యదర్శి లోకేష్, సంక్షేమ, విద్యా సహాయకురాలు జ్యోతి, వాలంటీర్ గిరిబాబు, వార్డు మెంబర్ లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జులై 31 లోపు గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్ని పంచాయతీలలో జగనన్న లేఔట్లలో గహ నిర్మాణాలను జులై 31 లోపు పూర్తి చేసి సామూహిక గహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఎంపీడీవో నాగరాజు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన గహ నిర్మాణ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీలోపు 196 గహాలను పూర్తి చేయాలని ఆదేశించగా అవి పూర్తి చేయడం జరిగిందని, అయితే కలెక్టర్ ఆదేశం ప్రకారం జులై 31వ తేదీ లోపు మండలంలోని మిగిలిన గోడల దశలో ఉన్న 335 గహాలు, మౌల్డింగ్ పూర్తయిన 216 గహాలు మొత్తం 551 ఇండ్లను జులై 31 లోపు పూర్తి చేసే విధంగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సందర్భంలో పలువురు సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ గహ నిర్మాణాల పరిశీలనకు

కేటాయించిన ప్రత్యేక అధికారులు లబ్ధిదారులతో మాట్లాడడానికి, వారిని గహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు రావడంలేదని తాము లబ్ధిదారులకు ఎన్నిసార్లు చెప్పినా తమ మాట ఖాతరు చేయడం లేదని తెలపడం గమనార్హం.

డ్రైవర్కు ఛాతినొప్పి... తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: పలమనేరు డిపో ఆర్టీసీ డ్రైవర్ రమేష్ (55) కు శుక్రవారం ఛాతిలో నొప్పి రావడంతో పంజాణి బస్ స్టాప్లో బస్ను సురక్షితంగా నిలిపేశాడు. స్థానిక ప్రయాణికుల సమాచారం మేరకు వివరాలు.. పలమనేరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో 38 మంది ప్రయాణికులు పలమనేరు నుంచి మదనపల్లికి వెళ్తుండగా పెద్ద పంజాణి బస్స్టాప్కు చేరుకునే సమయంలో డ్రైవర్ రమేష్కు ఛాతిలో నొప్పి అని బస్సును సురక్షితంగా నిలిపాడని వారు తెలిపారు. అదే సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న ఓ డాక్టర్ తక్షణమే సిపిఆర్ చేసి వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో మెరుగైన వైద్యం కోసం పలమనేరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు ప్రయాణికులు తెలిపారు.

మహానాడుకు తరలిన మండల టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు రాజమహేంద్రవరంలో జరిగే మహానాడుకు శుక్రవారం తరలివెళ్లారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద ఆధ్వర్యంలో తెదేపా మహానాడులో పాల్గొన్నట్లు వారు తెలిపారు. పలమనేరు నియోజకవర్గ కార్యకర్త, నాయకులు, జిల్లా నాయకులు వెళ్లినట్లు మండల అధ్యక్షులు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి చలపతి, ఎంపిటిసి సుబ్రమణ్యం, ఐటిడిపి అధ్యక్షుడు జె.సుబ్రమణ్యం, తుర్లపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బాలాజీ, తెలుగు యువత పగడాల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

బంగారుపాళ్యం: రాజమహేంద్రవరంలో జరగనున్న మహానాడుకు మండలంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు మండల తెలుగుదేశం అధ్యక్షులు జయ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర మహానాడు విజయవంతం చేయాలనే ఉద్దేశంతో ప్రతి కార్యకర్త మహానాడుకు హాజరుకావాలని అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ఛార్జ్ ఎన్.పి.ధరణి నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు రమేష్, కొండేటి శివ, ఎస్సీ సెల్ రవి, బీసీ నాయకులు హరిప్రసాద్, రాజమణికం తదితరులు ఉన్నారు.

బైరెడ్డిపల్లి: రాజమహేంద్రవరంలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మద్దతు తెలిపేందుకు బైరెడ్డిపల్లి మండలంలోని టిడిపి కార్యకర్తలు శుక్రవారం బైరెడ్డిపల్లి నాలుగు రోడ్ల కూడలి నుంచి రెండు బస్సుల్లో బయలుదేరినట్లు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.

వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలో ఖరీఫ్ 2023 గాను విత్తన వేరుశనగ పంపిణీ సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానంలో రైతులకు ఆధార్, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ ఆధారంగా మండలంలో ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు శుక్రవారం తెలిపారు. ఒక బ్యాగు 30 కేజీల విత్తన వేరుసెనగ రూ.2790 అవుతుందని రైతుకు ఒక మూటకు 40 శాతము సబ్సిడీగా రూ .1116 అందుతుందని, మొత్తంగా సబ్సిడీ పోను రూ.1674లు చెల్లించవలసి ఉంటుందన్నారు. సోమవారం నుంచి రైతు భరోసా కేంద్రాలలో రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు.

ద్విచక్ర వాహన వేలం

ప్రజాశక్తి-సోమల: పోలీసుల తనిఖీలో అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని ఈనెల 27వ తేదీ పుంగనూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో వేలం పాట వేయనున్నారని ఆసక్తి గల వారు 27వ తేదీ ఉదయం 10 గంటలకు పుంగనూరు పోలీస్ స్టేషన్ వద్దకు హాజరై వేలంపాట లో పాల్గొనవచ్చునని ఇన్ఛార్జ్ ఎస్సై మారుతి శుక్రవారం తెలిపారు.

నేడు రైతులతో సమావేశం

ప్రజాశక్తి-సోమల: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిచే మండలంలోని పెద్ద ఉప్పరపల్లె సమీపంలో ఉదయం 9 గంటలకు రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరుకానున్నారని, మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ మెంబర్లు తప్పక సమావేశానికి హాజరుకావాలని పలు అంశాలపై రైతులతో పార్లమెంటు సభ్యులు మాట్లాడే అవకాశం ఉందని మండల వైసీపీ అధ్యక్షులు గంగాధర్ రాయల్ తెలిపారు.

క్రీడలతో విద్యార్థులకు ఆరోగ్యం

ప్రజాశక్తి-సోమల: పాఠశాల విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతాయని మండల కేంద్రంలోని గ్రంథాలయ అధికారి రామకృష్ణ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పరుగు పందెం, యోగా తదితర అంశాలపై అవగాహన కల్పించి వారిచే వాటిని నిర్వహింపజేసి విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

రాయల విగ్రహానికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులో బలిజ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకష్ణదేవరాయులు విగ్రహానికి 100 రోజులు పూర్తి కావడంతో విగ్రహానికి పట్టణానికి చెందిన హరీష్ నాయుడు కుటుంబం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బలిజ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో పెళ్లి కానుక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేద, కాపు, బలిజ కుటుంబాల వివాహాలకు హాజరై శుభాశీస్సులు అందజేసి జ్ఞాపికలు అందజేయబడునని తెలిపారు. శ్రీకష్ణదేవరాయ విగ్రహ ప్రాంతానికి శ్రీకష్ణదేవరాయల సర్కిల్గా గుర్తించిన మునిసిపల్ వారికి బాస్ తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో సుధాకర్, పిజెసి బాబు, కిరణ్ కుమార్, సోమశేఖర్ నాయుడు, సుబ్బనాగయ్య, అములు, కోటీశ్వరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు జీవనోపాధికే వెచ్చించాలి

ప్రజాశక్తి-సోమల: స్వయం సహాయక సంఘాలలోని మహిళలు బ్యాంకులో పొందే రుణాలను జీవనోపాధికే వెచ్చించాలని వెలుగు ఏపీఎం శివ అన్నారు. శుక్రవారం ఆవుల పల్లె పంచాయతీలోని మహిళా సంఘాల సభ్యులకు రుణాల సద్వినియోగం అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాన్ని ఉన్నత స్థితిలో తీసుకోరావడానికి సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకు ద్వారా రుణాలను అందజేసి ఆర్థిక పరిపుష్టి పొందేందుకు సద్వినియోగం చేయాలన్నారు. అనంతరం ఏడు సంఘాలకు రూ. 76,50,000 ల బ్యాంకు రుణాలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

తారు వేయడం మరిచారు..!

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కైగల్ టు రామసముద్రం జాతీయ రహదారిలో గత ప్రభుత్వంలో రోడ్డు మరమ్మతులు చేసేందుకు జల్లిపరిచారు తారు వేయడం మరిచారు. దీంతో శుక్రవారం రామసముద్రం గ్రామానికి చెందిన ఖాదర్ బాషా కుటుంబీకులు ద్విచక్ర వాహనంలో బైరెడ్డిపల్లికి పోయి ఇంటికి సరుకులు తీసుకొని స్వగ్రామమైన రామసముద్రానికి వస్తుండగా జల్లి రోడ్లో అదుపుతప్పి వాహనం స్కిడ్ అయింది. దీంతో వాహనం నడుపుతున్న ఖాదర్ బాషా, అతని భార్య ముబీన, వీరి కుమారుడు విషాద్ భాష బలమైన గాయాలు తగలడంతో అటుగా వెళుతున్న సానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తారు రోడ్డు వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అదుపు తప్పి టమోటా లారీ బోల్తా

ప్రజాశక్తి-కార్వేటినగరం: అదుపు తప్పి టమోటా లారీ బోల్తా పడిన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా.. చిత్తూరు నుంచి పుత్తూరు మార్గంలో వెళుతున్న టమోటా లారీ తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన కొల్లాగుంట చెక్పోస్టు వద్ద బోల్తాపడటంతో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడినట్లు పేర్కొన్నారు. కొల్లాగుంట చెక్పోస్టు వద్ద లారీ బోల్తాపడే సమయంలో ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. లారీలోని టమోటాలు రోడ్లపై చెల్లాచెదురైనట్లు తెలిపారు.

పిడుగుపాటుతో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలోని చిచ్చిలివారి పల్లె గ్రామ పంచాయతీలో గురువారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పాటుకు గురై ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయి. చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీ, ముంతావారిపల్లెకు చెందిన రైతు ఎస్.చిన్న కుమారుడు ఎస్. నరసింహులు మేకలు మేపుకోవడానికి తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. సాయంత్రం 5 గంటల సమయంలో వారి వ్యవసాయ పొలం నుంచి మేకలను తోలుకొని ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చింది. మేకలను పట్టుకుని చెట్టు కిందకు వెళ్లిన నరసింహులు పిడుగుపాటుకు గురయ్యాడు. అతని వెంట ఉన్న రూ.40 వేల విలువ చేసే 4 మేకలు అక్కడికక్కడే మతి చెందాయి. నరసింహులు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో చెట్టు కిందనే ఉండిపోయాడు. రాత్రి ఇంట్లోని వారు నరసింహులు రాకపోవడంతో పొలం వైపుగా వెళ్లారు. చెట్టు కింద పడి ఉన్న అతనిని చూసి హుటాహుటిన పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అతను చికిత్స పొందుతూ ఉన్నాడు. పిడుగుపాటుకు గురైన వ్యక్తికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. సమాచారం అందుకున్న ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కార్మికుల జీతాలు చెల్లించండి

ప్రజాశక్తి-నగరి: గ్రామాల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు 10 నుంచి 12 నెలలు పెండింగ్లోని జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులకు నెల జీతాలు ఇప్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల మొండి వైఖరి నశించాలన్నారు. కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, సామాజిక బాధ్యత కింద పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఏఐటియుసి పట్టణ నాయకులు భాషా, అంబాసిడర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రన్, నగరి గ్రీన్ అంబాసిడర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దేశప్ప, కుమారు, సెల్వం, రాజబాబు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలం పరిధిలోని లక్కనపల్లి సచివాలయాన్ని ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, తహశీల్దార్ కుమారస్వామి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సచివాలయ సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను సూచించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ 30వ తేదీ జరగబోయే వాలంటీర్ల సన్మానం కార్యక్రమం సచివాలయంలో ఉంటుందని దీనికి సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ ఉండి ఈ కార్యక్రమంలో జయప్రదం చేయాలని ఆయన తెలియపరిచారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్, స్థానిక సర్పంచ్ కష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచెర్ల: ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లైస్ విసి, ఎండి జి.వీర పాండ్యన్ ఐఏఎస్ శుక్రవారం రొంపిచెర్ల గ్రామ సచివాలయం-2ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఎంపీడీవో రాజేంద్ర, ఈవో నాగరాజ, పంచాయతీ కార్యదర్శి రవిచంద్రబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల మధ్య విభేదాలు సృష్టించడం తగదు

ప్రజాశక్తి-పలమనేరు: అమరావతిలో ఇండ్ల స్థలాల పేరుతో పేదల మధ్య విభేదాలు సృష్టించడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అమరావతికి అన్ని సామాజిక వర్గాల రైతులు ఉచితంగా పంటలు పండే పొలాలను త్యాగం చేస్తూ ఇచ్చిన భూముల్లో రాజధాని నిర్మించక పోవడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివద్ధి అయితే వేలాదిమంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించే దిశగా భూములు కేటాయిస్తే ఆ భూమిలో జగన్ ప్రభుత్వం దురుద్దేశంతో ఇళ్ల స్థలాలు ఇవ్వడం ప్రజల మధ్య విభేదాలు సష్టించడం తప్ప వేరే కాదన్నారు. సమావేశంలో పలమనేరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యస్ గుర్రప్ప, దాసరి చంద్ర, పి.రఘులు పాల్గొన్నారు.